بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 19.10.2018 (Telugu)**

**ఒక రకమైన అన్యారాధన రహస్య ముగా విషము వలె ప్రభావము చూపును, అదేమనగా అల్లాహ్ తఆలాపై నమ్మకము, విశ్వాసము పూర్తిగా లేకుండా పోయెను, ఇతర వస్తువులపై అల్లాహ్ తఆలా కంటే ఎక్కువ నమ్మకము గలదు తమ ఉద్యోగములు, తమ వ్యాపారములు, ప్రాపంచిక పనుల పట్ల అధిక శ్రద్ధ గలదు అందుకే నమాజుల వైపు శ్రద్ధ లేదు, మస్‌జిదులను జనావాసాలుగా మార్చుటకు శ్రద్ధ లేదు మమ్ములను సంపూర్ణ విశ్వాసులుగా మార్చాలని అల్లాహ్ తఆలాతో సవినయంగా మనము ప్రార్థన చేయవలెను**

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 19.10.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఆఫియత్, ఫ్లాడెల్ఫియా -అమెరికాలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అత్తౌబహ్ అధ్యాయములోని 18వ సూక్తిని పఠించిరి.

اِنَّمَا یَعۡمُرُ مَسٰجِدَ اللّٰہِ مَنۡ اٰمَنَ بِاللّٰہِ وَالۡیَوۡمِ الۡاٰخِرِ وَاَقَامَ الصَّلٰوۃَ وَاٰتَی الزَّکٰوۃَ وَلَمۡ یَخۡشَ اِلَّا اللّٰہَ فَعَسٰۤی اُولٰٓئِکَ اَنۡ یَّکُوۡنُوۡا مِنَ الۡمُہۡتَدِیۡنَ

అనగా అల్లాహ్‌ను, పరలోక దినమును విశ్వసించి, ప్రార్థనలు (నమాజ్) సలుపుచు, దానములు (జకాత్) చేయుచు, అల్లాహ్‌కు తప్ప ఎవనితో భయపడని వాడే అల్లాహ్ మస్‌జిదులలో చేరుటకు అర్హుడు. వీరు తొందరలో మార్గదర్శనము పొందిన వారిలో పరిగణింపబడుదురు.

ఈ నగరములో మొదటి మస్‌జిద్ నిర్మించుటకు అల్లాహ్ తఆలా మనకు అవకాశము కల్పించెను. నేడు దాని ప్రారంభోత్సవము జరుగుచున్నది. *అల్‌హందులిల్లాహ్.* ప్రాపంచిక భవనములు లేదా ప్రాపంచిక లాభములు పొందుటకు నిర్మించబడిన భవనములను ప్రారంభించే సందర్భమున ప్రాపంచిక, బాహ్య వినోద కార్యక్రమాలు జరుపుకుంటారు. మనము ఈ భవనములతో ఫలానా పలానా ప్రాపంచిక లాభములు పొందుతామని ప్రకటిస్తారు. కాని మనము మస్‌జిదులను ప్రారంభించినప్పుడు, మనము మస్‌జిద్ నిర్మించినప్పుడు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు ఉద్దేశముతో నిర్మిస్తాము. అల్లాహ్ తఆలా ఆదేశించిన విషయములను పాటించుట అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు అనివార్యము. వాటిలో మొట్టమొదటిది, అతి ముఖ్యమైన ఉద్దేశము అల్లాహ్ తఆలా హక్కు చెల్లించుట. అల్లాహ్ తఆలా ఆదేశించిన విధముగా మనము ఆచరించుట. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను పఠించిన సూక్తిలో అల్లాహ్ తఆలా మనకిట్లు తెలిపెను. మస్‌జిద్ నిర్మించు వారి దృష్టిలో ఏ ఉద్దేశముండవలెను లేదా మస్‌జిద్ నిర్మించు హక్కును ఎవరు చెల్లిస్తారు. దానిని జనావాసముగా మార్చుటకు కలత చెందేవారే వీరు. దానిని ఉచ్చ స్థితిలో వుంచుటకు ప్రయత్నింతురు. అల్లాహ్ తఆలా, పరలోక దినమును విశ్వసిస్తారు. అల్లాహ్ తఆలా, పరలోక దినమును విశ్వసిస్తామని అందరంటారు. కాని అది ఆచరణలో కూడ బహిర్గతము కావాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. అది ఆచరణ రూపంలో ఎలా బహిర్గతమగును? ఒకటి సామూహిక నమాజ్‌తో దాని ఆచరణ బహిర్గతమగును. రెండవది నమాజ్‌లో అల్లాహ్ తఆలా పట్ల అతిశ్రద్ధ, ధ్యానముండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశములు, విశ్లేషణచే మనకిదే తెలుస్తున్నది. సామూహిక నమాజ్‌కు అలవాటు పడినవారే నమాజ్‌ను స్వచ్ఛమైన రీతిలో సలుపుతారు. తమ దృష్టిని అల్లాహ్ తఆలా పట్ల పూర్తిగా కేంద్రీకరించిన వారు కావలెను. దుఆ (ప్రార్థన), ఇస్తిగ్ఫార్ (పశ్చత్తాపము), శ్రద్ధతో నమాజ్‌ను సలుపవలెను.

మరల ఇట్లనెను. జకాత్ (విధి దానములు) చెల్లించవలెను. ధర్మము కొరకు త్యాగములు సమర్పించవలెను. అల్లాహ్ తఆలా సృష్టి (ప్రాణుల) అభ్యున్నతి కొరకు, వారి హక్కులు చెల్లించుటకు ధన త్యాగము చేయువారై వుండవలెను. ఒక ముస్లిం, విశ్వాసిపై గల ఈ బాధ్యత ఏదో సాధారణమైనది కాదు. ఈ మస్జిద్ నిర్మించిన తరువాత ఇక్కడికి వచ్చేవారు లేదా మస్‌జిద్ నుండి తమను తాము జోడించుకొను వారిపై గతము కంటే ఎక్కువ బాధ్యతలు గలవు. మీరు తమ ప్రార్థనలు హక్కులు కూడ చెల్లించవలెను. అల్లాహ్ తఆలా సృష్టించిన ప్రాణుల హక్కులు కూడ చెల్లించవలెను. అప్పుడే మీరు అల్లాహ్ తఆలా దృష్టిలో మార్గదర్శనము పొందినవారిలో

పరిగణింపబడుదురు, అల్లాహ్ తఆలా దృష్టిలో ప్రీతిపాత్రులైన వారిలో లెక్కించబడుదురు. ఈ సూక్తి కంటే ముందటి సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లనెను. మస్జిద్‌లు నిర్మించు లేదా వాటిని జనావాసాలుగా మార్చు హక్కు అన్యారాధకులకు లేదు. ఎందుకనగా వారి హృదయములు అన్యారాధకులతో నిండివున్నవి. అన్యారాధకులతో నిండివున్న వారు అల్లాహ్ తఆలా హక్కు చెల్లించనే చెల్లించలేరు. అల్లాహ్ తఆలా సృష్టించిన ప్రాణుల హక్కు చెల్లించలేరు. అన్యారాధన అనేక రకాలుగా యుండును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఒకటి పెద్ద అన్యారాధన. అందులో మానవున్ని లేదా రాయిని లేదా ప్రాణరహిత వస్తువులను లేదా ఊహజనిత దేవీలు, దేవతలను దేవునిగా భావిస్తారు. మరో రకమైన అన్యారాధన గలదు. అది రహస్యముగా విషము వలె ప్రభావము చూపును. ఈ కాలములో అది చాలా పెరుగుచున్నది. అదేమనగా అల్లాహ్ తఆలాపై ఏమాత్రం నమ్మకము, విశ్వాసము లేకుండా పోయెను. అల్లాహ్ తఆలా కంటే కారణములు ఇతర వస్తువుల పట్ల అధిక నమ్మకము ఏర్పడినదని వారీ ఈ విషయమును విశదీకరించిరి. తమ ఉద్యోగములు, తమ వ్యాపారములు, తమ ప్రాపంచిక పనుల పట్ల అధిక శ్రద్ధ గలదు. అందుకే నమాజుల పట్ల శ్రద్ధ సడలినది. మస్‌జిదులను జనావాసాలుగా మార్చుటకు ఆసక్తి లేదు. మమ్ములను సంపూర్ణ విశ్వాసులుగా మార్చాలని అల్లాహ్ తఆలాతో సవినయంగా మనము ప్రార్థన చేయవలెను. మనము ఫ్లాడెల్ఫియాలో ఒక అందమైన మస్‌జిద్‌ను నిర్మించుకున్నామని మాత్రమే సంతోషపడకూడదు. దాని హక్కు చెల్లించుచు మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరు కావలెను. వీరు మస్‌జిద్‌ను అల్లాహ్ తఆలా కొరకు నిర్మించినారని, దాని హక్కు కూడ చెల్లించుచున్నారని ఇతరులు మన గురించి అనవలెను. ఈ భావనను మనము మనలో కల్పించు కొనుటకు ప్రయత్నించవలెను. ఇటువంటి భావన యున్నప్పుడు, ఇందుకు మనము కృషి చేసినప్పుడు ఈ మస్‌జిద్ శుభములు, అనుగ్రహములను మనము ఈ ప్రపంచములో కూడ చూడగలము. మన పిల్లలు, భావితరాలు కూడ ధర్మముతో సంబంధీకులై యుందురు. మనము అల్లాహ్ తఆలా సందేశమును కూడ ఈ ప్రాంతము, ఈ నగరములో ప్రచారము చేయువారగుదుము. దైవ ఏకత్వమును ప్రపంచములో స్థాపించువారగుదుము. హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ప్రపంచములో ఎగురవేయువారగుదుము.

మస్‌జిదుల నిర్మాణ ఉద్దేశమొకటి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఏ ప్రాంతములో ఇస్లాం నిజమైన బోధన, స్వచ్ఛమైన సందేశము అందించదలచిరో అక్కడ మస్‌జిద్ నిర్మించగలరు. వారింకా ఇట్లనిరి. మన జమాఅత్‌నకు ఇప్పుడు మస్‌జిదులు చాలా అవసరమున్నవి. ఇది అల్లాహ్ తఆలా గృహము. ఏ గ్రామము లేదా నగరములో మన మస్‌జిద్ నిర్మించబడునో అక్కడ జమాఅత్ ప్రగతికి పునాది పడినదని భావించగలరు. ఏ గ్రామము లేదా నగరములో ముస్లిములు తక్కువున్నారో లేదా అసలే లేరో అక్కడ ఇస్లాం అభివృద్ధి చెందాలంటే ఒక మస్‌జిద్ నిర్మించవలెను. అప్పుడు అల్లాహ్ తఆలా స్వయముగా ముస్లిములను తీసుకొచ్చును. కాని మస్‌జిద్ నిర్మాణములో సదుద్దేశముండవలెను, అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే అలా చేయవలెను. అనగా మస్‌జిద్ నిర్మాణ కార్యక్రమము దైవ ప్రీతి కొరకు మాత్రమే చేయవలెను. స్వప్రయోజనాలు లేదా దుష్టత్వము అందులో ఇసుమంత కూడ లేనప్పుడే అల్లాహ్ తఆలా శుభము కలిగించును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కనుక మనము మస్‌జిద్ నిర్మించినను లేదా మస్‌జిద్ కొరకు మనము ధన త్యాగము చేసినను అది దర్శననిమిత్తం కాకూడదను విషయమును మనము సదా గర్తుంచుకోవలెను. మస్‌జిద్ నిర్మించబడినచో మనము ప్రార్థన హక్కు చెల్లించువారగుదుమనే ఆలోచన యుండవలెను. మన భావితరాలు కూడ సురక్షితముగా యుండును. ధర్మముతో సంబంధము కలిగియుండును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ మస్‌జిద్ నిర్మాణము, జనావాసముతో పాటు ఇక్కడ యుండేవారిపై మరో పెద్ద బాధ్యత కూడ గలదు. ఈ నగరములో ఇస్లాం ప్రచారము కొరకు ఈ మస్‌జిద్ ఉపయోగడపవలెను. క్రీ.శ. 1920 సం॥లో హ్రజత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు ముబల్లిఘ్ (ప్రచారకులు)గా అమెరికాకు వచ్చినప్పుడు ఇక్కడ ఫ్లాడెల్ఫియా ఓడరేవులో అడుగిడిరి. కాని అప్పుడు వారిని దేశములో ప్రవేశించుటకు అనుమతించక ఒక గృహములో బంధించిరి. అక్కడ మరికొందరు ఖైదీలుండిరి. వారి ప్రచారము వలన రెండు నెలల్లో 15 మంది ఖైదీలు ఇస్లాం స్వీకరించిరి. ప్రచారముతో పాటు వారి ఆచరణాత్మక ఆదర్శము కూడ యుండెను. వారి ధర్మబద్ధత యుండెను.

వారి దుఆలుండెను. ప్రచారము కొరకు ఇది చాలా ముఖ్యము. వారిక్కడ వున్నంత కాలము సుమారు ఐదారు వేల మంది అహ్మదీయులైనారని అంటారు. బైఅత్‌ల సంఖ్య ఇదే రకంగా కొనసాగినచో కొన్ని దశకములలోనే లక్షల వరకు ఈ సంఖ్య చేరవచ్చునని అప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు అనిరి. కాని ఆ లక్ష్యము నెరవేరలేదు. ఇందుకు ఆటంకములు లేదా పరిస్థితులు లేదా మన బలహీనతలు కారణము కావచ్చును. కానిప్పుడు అవకాశమున్నది. ఇందుకు మనమొక సంకల్పముతో కృషి చేయవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హయాంలోనే ఇక్కడికి సందేశమందెను. ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ పుస్తకము బరాహీనె అహ్మదియ్యాలో ప్రస్తావించిరి. డా॥ ఏ.జార్జ్ బేకర్ (నంబర్ 404, సస్కేహానా ఈవేన్యూ) ఫ్లాడెల్ఫియా అమెరికా గారు రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ పత్రికలో నా పేరు, ప్రస్థావన చదివి తమ ఉత్తరములో ఇట్లు వ్రాసిరి. మీ ఇమామ్ అభిప్రాయాలతో నేను ఏకీభవించుచున్నాను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవేశపెట్టిన ఇస్లాంనే వారు సరియైన రీతిలో ప్రపంచానికి తెలియజేశారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేటికి వంద సం॥ల క్రితం ఇక్కడికి అహ్మదియ్యత్ చేరెను. ఇప్పుడు అల్లాహ్ తఆలా ఈ నగరములో ఒక అందమైన మస్‌జిద్ నిర్మించుటకు అనుగ్రహించెను. దీని ద్వారా ఇస్లాం అందమైన బోధన, సందేశము నలు వైపుల వ్యాపించుటకు ఒక నూతనోత్తేజంతో జమాఅత్, ముబల్లిఘ్ మంచి కార్యక్రమాలు రూపొందించవలెను. ప్రజలు ఈ ప్రాంతమునకు వచ్చి ఇక్కడ నివాసమేర్పచుకునేందుకు ప్రయత్నించేలా ఈ ప్రాంతము శాంతి, అందములో ఎదగవలెను. జనాభా ప్రకారము అమెరికాలో ఇది 6వ పెద్ద నగరము. ఈ నగరము, దీని చుట్టు ప్రక్కల ప్రాంతములలో ఇస్లాం సరియైన సందేశము అందినచో వీరిలో నుండే నిజమైన ఆరాధకులు, మస్‌జిద్‌ను జనావాసాలుగా మార్చే, అల్లాహ్ తఆలా భీతిగలవారు, మార్గదర్శనము పొందినవారు పుట్టుదురు. ఇన్‌షాఅల్లాహ్. మనము నిర్మించు ప్రతి మస్‌జిద్ మనకు ఒక పెద్ద ఛ్యాలంజ్‌ను విసురును. మన స్థితులను కూడ సరిదిద్దుకోవలెను. అల్లాహ్ తఆలాతో సంబంధములో కూడ, ఆచరణాత్మక ఆదర్శములో కూడ మన స్థితులను మెరుగుపరచుకోవలెను. ప్రచార మార్గములను కూడ విశాలం చేయవలెను. మనము మస్‌జిద్ నిర్మించుకున్నామని మాత్రమే ఆనందపడి కూర్చోకూడదు. తమ ప్రయత్నములు, సర్వ శక్తులనుపయోగించి అల్లాహ్ తఆలా ఆమోదము పొందే విధముగా తమ స్థితుల, ఆరాధనలను ఉన్నత ప్రమాణాల వరకు చేర్చుట ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్మినవారి కర్తవ్యము. వీటి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు పదే పదే సూచించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. మస్‌జిదుల నిజమైన అందము భవనములతో కాక సదుద్దేశముతో నమాజ్ చదివే ఆరాధకులతో ముడిపడివున్నది. ఇంకా ఇట్లనిరి. ధర్మబద్ధతతో మస్‌జిదులు నిర్మించవలెననే ఆదేశము గలదు. కనుక సదుద్దేశముతో నమాజ్ చదివినప్పుడు, ధర్మబద్ధతను పాటించుచు మస్‌జిదులను జనావాసాలుగా మార్చినప్పుడు ప్రార్థనలు కూడ ఆమోదించబడును. ముస్లిమేతరులలో ఇస్లాం నిజమైన సందేశమందును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. మేలు కలిగించు విషయము నేర్చుకోవాలనే ఉద్దేశముతో మా మస్‌జిదులో ప్రవేశించువాడు అల్లాహ్ తఆలా మార్గములో ప్రవేశించువాడు జిహాద్ చేసినవానితో సమానమగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇస్లాం జిహాద్‌ను బోధించెనని నేడు ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్నారు. కొందరు ముస్లిముల కర్మలు కూడ ఇందుకు ఆజ్యం పోయుచున్నవి. కాని సత్కార్యములను నేర్చుకొనుట, పుణ్యములను ఆచిరంచుట, సత్కార్యములను వ్యాపింపజేయుట ఒక నిజమైన విశ్వాసి కర్తవ్యము. ఒక రకంగా అతడు జిహాద్ చేయునట్లగును. ఇటువంటి జిహాద్ చేయుట అహ్మదీయులమైన మన కర్తవ్యము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ప్రపంచ సంతోషములు, కోరికలు ఒక్క అహ్మదీ దృష్టిలో కూడ యుండకూడదు. పరలోకము గురించి వ్యాకులత కలుగవలెను. అక్కడి బహుమానములు, ప్రయోజనములు శాశ్వతమైనవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కూడ మానవుని కర్మల దినచర్య వ్రాయును. కనుక మానవుడు కూడ తమ కర్మల దినచర్య వ్రాయవలెను. మానవుని ఈనాడు రేపు సమానం

కాకూడదు. పుణ్యములో అభివృద్ధి చేయు విషయములో ఏ మానవుని ఈనాడు రేపు సమానమయ్యేనో అతడు నష్టములో పడెను. అల్లాహ్ తఆలాను నమ్మువాడై, సంపూర్ణ విశ్వాసము కలిగివున్న మానవుడు ఎన్నటికి వృధా చేయబడడు. కనుక ఇది చాలా ఆలోచించదగ్గ సమయము. అల్లాహ్ తఆలా మనలను ఆశీర్వదించినప్పుడు అతనికి మనము కృతజ్ఞతలు తెలుపుట మన కర్తవ్యము. తమ ప్రాపంచిక వ్యాపారముల వలన అల్లాహ్ తఆలా హక్కును, తమ ప్రార్థనలను మరచిపోయారో లేదా అటువైపు తగిన విధంగా శ్రద్ధ లేని వారు తమ బైఅత్ ప్రతిజ్ఞ ఏమిటి, మన కర్మలు ఏమిటని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ప్రపంచములో లీనమగుట అభివృద్ధి కాదు, వినాశమని ఇక్కడికి క్రొత్తగా వచ్చినవారు గర్తుంచుకోగలరు. ప్రాపంచికముపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చువారు కావలెను. మస్జిదుల హక్కులు చెల్లించువారు కావలెను. అల్లాహ్ తఆలా ప్రార్థన హక్కు చెల్లించువారు కావలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. సాధారణ ప్రాపంచిక ప్రజలు జీవితము గడిపినట్లే గడుపుట మన జమాఅత్ ఉద్దేశము కాదని గుర్తుంచుకోగలరు. మీరు కర్మలు చూపక కేవలం తమ మాటలతో అంగీకరించాలని నేను ఆశించడం లేదు. ఇది దీన స్థితి. దీనిని అల్లాహ్ తఆలా ఇష్టపడడు. ప్రపంచ ఈ స్థితియే కోరినందున అల్లాహ్ తఆలా నన్ను సంస్కరణకై పంపెను. అల్లాహ్ తఆలా స్థాపించదలచిన జమాఅత్ కర్మల రహితమైనచో నిలువదని గుర్తుంచుకోగలరు. ఇదెంత గొప్ప జమాఅత్ అనగా దీనికి సన్నాహాలు ఆదమ్ కాలము నుండి మొదలైనవి. ఈ ఆహ్వానము గురించి వార్తనందించని ప్రవక్త లేడు. కనుక దీనిని గౌరవించండి. సత్యవంతుల పక్షము మీరేనని తమ కర్మలతో నిరూపించండి. ఇదేదో సులభమైన పని కాదు. అతి చింతనతో ఇటువైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది. ప్రపంచము లేదా ప్రపంచ సంపద మనకు లేదా మన పిల్లల జీవితమునకు రక్షణ కాదని సదా గుర్తుంచుకోవలెను. ఇహపరలోకములో అల్లాహ్ తఆలా శుభములు, అనుగ్రహములను పొందుటకు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనుటయే మన మనుగడకు రక్షణ. అతని ఆదేశములను పాటించుటయే జీవితమునకు రక్షణ. దీని ప్రకారము జీవితము గడుపుటకు అల్లాహ్ తఆలా ప్రతి ఒక్కరిని అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మస్జిద్ గురించి కొన్ని వివరములు కూడ నేను ప్రస్తావింతును. ఈ మస్జిద్ స్థలము 2007 సం॥లో కొనుగోలు చేయబడెను. 2013 సం॥లో ఇందులో పనులు మొదలైనవి. ఈ సం॥ ఇప్పుడీ మస్జిద్ పూర్తయినది. 8.1 మిలియన్ డాలర్లు ఖర్చు అయినవి. ఇందులో స్థానిక జమాఅత్ 2 మిలియన్ల 43 లక్షల 5 వేల కంటే ఎక్కువ డాలర్లు చెల్లించగా ఒక మిలియన్ 24 లక్షల కంటే ఎక్కువ అమెరికాలోని ఇతర జమాఅత్‌లు చెల్లించినవి. 4 మలియన్ల 47 లక్షల కంటే ఎక్కువ డాలర్లు జాతీయ కేంద్రము చెల్లించెను. ఈ స్థలం మొత్తం 4 ఎకరాలలో వున్నది. మస్జిద్ రెండు అంతస్థులలో నిర్మించబడెను. 5 వేల చదరపు అడుగలలో పురుషులకు, స్త్రీలకు ఒక పెద్ద హాలు గలదు.

ప్రతి అహ్మదీ ఈ మస్జిద్ నిర్మాణ ఉద్దేవమును పూర్తి చేయుగాక! ఈ ప్రాంతములో ఇస్లాం నిజమైన సందేశమును అందించుటలో ఈ మస్జిద్ కీలక పాత్ర పోషించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................